# అట్టహాసంగా..

- పట్టణ ఆర్యవైశ్య సంఘం బిగాల కృష్ణమూర్తి భవనం ప్రారంభం
- హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ కవిత, ఎమ్మెల్యేలు బిగాల, బాజిరెడ్డి
- ఆకట్టుకున్న మహిళల కోలాటాలు, చిన్నారుల నృత్యాలు
- శ్రీ కన్యకాపరమేశ్వరి జన్మక్షేత్రం పెనుగొండ ఉత్సవ మూర్తి, పాదుకలకు పంచామృత అభిషేకం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత, వేదికపై మంత్రి సత్యవతి రాథోడ్, అర్బన్ ఎమ్మెల్యేలు బిగాల, బాజిరెడ్డి

ఖలీల్‌వాడి/నిజామాబాద్ కల్చరల్, అక్టోబర్ 1 : నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించిన పట్టణ ఆర్య వైశ్య సంఘం బిగాల కృష్ణమూర్తి భవనాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేలు బిగాల గణేశ్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అండగా ఉంటామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మానవతా దృక్పథంతో పని చేస్తుందని అన్నారు. ఆర్యవైశ్యులు విరివిగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఆర్యవైశ్యుల్లోనూ పేదలు ఉన్నారని వారికి కల్యాణ లక్ష్మి అందజేస్తున్నామన్నారు. ఆర్యవైశ్య సంఘానికి రూ. కోటీ 50 లక్షలు ప్రభుత్వం తరపున మంజూరు చేశామన్నారు. అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా రూ. 75 లక్షలు విరాళంగా ఇచ్చారన్నారు. నగర అభివృద్ధికి అర్బన్ ఎమ్మెల్యే చాలా కష్టపడుతున్నారని.. మరోసారి ఆశీర్వదించాలని కోరారు. దానగుణం ఉన్న వ్యక్తి గణేశ్ కావున అందరూ అండగా ఉండాలన్నారు. ఐటీ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. అభివృద్ధికి పాటుపడేవారిని ఆదరించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా మాట్లాడుతూ భవన ప్రారంభోత్సవానికి విచ్చేసిన సోదర సోదరీమణులను అభినందించారు. నగరంలోని కిషన్ గంజ్‌లో దాదాపు 80 సంవత్సరాల క్రితం నిర్మించిన పట్టణ ఆర్యవైశ్య సంఘ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనం నిర్మించాలని సంకల్పించి.. కవితక్కతో నిధుల కోసం చర్చించగానే ఒక్క క్షణం ఆలోచించకుండా రూ.కోటీ 50 లక్షలు మంజూరు చేశారని, తమ తండ్రి బిగాల కృష్ణమూర్తి మన మధ్యలో లేకపోయినా వారి జ్ఞాపకార్థం రూ.75 లక్షలు విరాళంగా ఇచ్చామన్నారు. అదే విధంగా నగరంలోని వివిధ ఆర్యవైశ్య సంఘాలకు రూ. 5 లక్షల చొప్పున రూ.60 లక్షలు మంజూరు చేశామన్నారు. ఆర్యవైశ్య వసతిగృహం నిర్మాణానికి రూ. కోటి నిధులు మంజూరు చేశామని, ఒక్క ఆర్యవైశ్య సంఘానికి కాకుండా నగరంలోని అన్ని కులసంఘాలు, మతాల వారికి భవనం నిర్మించుకోవడానికి నిధులు మంజూరు కేటాయించామన్నారు. మరోవైపు అందరి సహకారంతో నగరాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతూకిరణ్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, కొత్తకోట ఎంపీపీ మౌనిక, రేణికుంట్ల గణేశ్‌గుప్తా, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ఆగిరి వెంకటేశ్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మోటూరి దయానంద్‌గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొండవీర శేఖర్‌గుప్తా, పట్టణ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

**ఆలయంలో ప్రత్యేక పూజలు**

నగరంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య కులస్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జై వాసవి... జైజై వాసవి నామస్మరణతో ఆలయం మార్మోగింది. వాసవీ మాత జన్మ క్షేత్రమైన పెనుకొండ నుంచి వాసవి ఉత్సవమూర్తి, పాదుకలు తెచ్చి ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, గణపతి హోమం తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పెనుకొండ క్షేత్ర ఆలయ ప్రధాన అర్చకులు శేషగిరి మణికంఠ శర్మ, వేలేటి గౌరీ శంకర శర్మ, ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



కోలాటమాడుతున్న మహిళలు



వివరాలు సేకరిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ సత్యనారాయణ

# భయపెట్టి ఓట్లు వేయించలేదు

- అధికారులకు వివరించిన అభంగపట్నం వాసులు
- గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించిన కలెక్టర్, సీపీ

నవీపేట,అక్టోబర్ 1: 2018 ఎన్నికల్లో తమను భయపెట్టి ఎవరూ ఓటు వేయించుకోలేదని అభంగపట్నం గ్రామస్తులు అధికారులకు వివరించారు. సమస్యాత్మక గ్రామంగా గుర్తించిన అభంగపట్నంను కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, సీపీ సత్యనారాయణ ఆదివారం సాయంత్రం సందర్శించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత ఎన్నికల్లో సమస్యాత్మక గ్రామంగా ఎందుకు ఏర్పడిందో విచారణ చేపట్టారు. 2017 సంవత్సరంలో గ్రామంలో జరిగిన ఓ ఘటనలో లక్ష్మణ్, రాజేశ్వర్ కలిసి గ్రామానికి చెందిన భరత్‌రెడ్డి తమను కులం పేరుతో దూషించారని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో గత ఎన్నికల్లో గ్రామాన్ని సమస్యాత్మకంగా గుర్తించారు. బాధితులతోపాటు గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టి వివరాలు సేకరించారు. తమను గ్రామంలో ఎవరూ కూలి పనులకు పిలవడం లేదని లక్ష్మణ్, రాజేశ్వర్ తెలిపారు. కాగా.. తాము భరత్‌రెడ్డితో రాజీ కుదుర్చుకొని కేసు వాపస్ తీసుకున్నామని అన్నారు. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. బాధితులు తమకు ఎవరితో భయం లేదని చెప్పారని సీపీ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రమాదేవి, తహసీల్దార్ ధన్వాల్, ఎస్సై యాదగిరిగౌడ్, ఎంపీడీవో సయ్యద్ సాజిద్‌అలీ, డిప్యూటీ తహసీల్దార్ సవాయ్‌సింగ్, గిర్దావర్ మోహన్, ఏఈ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దులో పకడ్బందీ తనిఖీలు: కలెక్టర్

రెంజల్, అక్టోబర్ 1: త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రెంజల్ మండలంలోని కందకుర్తి వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పకడ్బందీగా తనిఖీలు చేపడుతున్నట్లు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు అన్నారు. కందకుర్తి చెక్‌పోస్టును ఆదివారం సాయంత్రం సీపీ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద రెవెన్యూ, ఎక్సైజ్, ఫారెస్టు, పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతరం పని చేస్తాయని కలెక్టర్ అన్నారు. అంతకు ముందు వారు త్రివేణి సంగమ క్షేత్రం విశిష్టతను కలెక్టర్, సీపీ అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ –మహారాష్ట్ర భూ భాగాలు, నది ఒడ్డున గల సంగమేశ్వర్ ఆలయం, బాబ్లీ ప్రాజెక్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తహసీల్దార్ రాంచందర్, సర్పంచ్ ఖలీంబేగ్, బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్ రాజు, రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి ఆదరించండి

- కాంగ్రెస్, బీజేపీతో జాగ్రత్తగా ఉండాలి
- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



గ్రామంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్, అక్టోబర్ 1: అభివృద్ధిని చూసి ఆదరించాలని ఆర్మూర్ ఎమ్మెల్యే, పీయూసీ చైర్మన్ ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో నమస్తే నవనాథపురం కార్యక్రమంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్రను ఆదివారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు డప్పువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలోని వీధి వీధినా తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ అక్కడికక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.....కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాయని అన్నారు. గోవింద్‌పేట్‌లో సైతం కోట్ల రూపాయాల నిధులతో సీసీ రోడ్లు, మురికికాలువలు, బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టామని, గ్రామంలో బీడీ, వృద్ధాప్య, దివ్యాంగ, వితంతు పింఛన్ల పేర వేల మందికి ప్రయోజనం కల్పించామన్నారు. అనంతరం గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జమునా గంగాధర్, సొసైటీ చైర్మన్ బంటు మహిపాల్, ఆర్మూర్ మాజీ వైస్ ఎంపీపీ ఈ గంగాధర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కాశిరెడ్డి నర్సారెడ్డి, సీనియర్ నాయకులు అప్పాల సురేశ్, గణేశ్, భూపతి, శ్రీనివాస్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రొసీడింగ్ కాపీల అందజేత**

గోవింద్‌పేట్ గ్రామంలోని పలు కుల సంఘాల భవనాల నిర్మాణానికి భూమిపూజలు చేశారు. నిధుల మంజూరు కాపీలను అందజేశారు. హనుమాన్ మందిర ప్రహరీ నిర్మాణానికి రూ5లక్షలు, గౌడ సంఘానికి రూ5లక్షలు, దేవాంగ సంఘానికి రూ.3లక్షలు, మాల సంఘానికి రూ.10లక్షలు, మాదిగ సంఘానికి రూ.15లక్షలు, కుమ్మరి సంఘానికి రూ.5లక్షలు, చర్చికి రూ. 8లక్షలు, రజక సంఘానికి రూ. 3లక్షలు, నాయిక్‌పోడ్ సంఘానికి రూ.5లక్షలు, మున్నూరు కాపు సంఘానికి రూ.10లక్షలు, గురడి కాపు రెడ్డి సంఘానికి రూ.10లక్షలు, పద్మశాలీ సంఘానికి రూ.3లక్షలు, యాదవ సంఘానికి రూ. 5లక్షలు, చెంచు సంఘానికి ప్లాటు, రూ. 5లక్షల మంజూరు ప్రొసీడింగ్ పత్రాలను ఆయా సంఘాల ప్రతినిధులకు అందజేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**FOR LEASE/RENT**


★1000 Sq.ft కమర్షియల్ స్థలం (గ్రౌండ్ ఫ్లోర్), ఇ.నెం.5-5-255, వివేకానందకాలనీ, ప్రియడిలక్స్ రోడ్, కామారెడ్డి నందు లీజ్/కిరాయికి ఇవ్వబడును. సం॥ 8185975007, 9849567007 NTZ-309190

**FLAT FOR SALE**

★Belford Residency @Kompally 2BHK Ready to move 825 Sft 43.26*lks With Solar Geyser, Parking with Charging Provision & More **Cell: 81251 53011** NTZ-308899

**WANTED**

★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో॥ + వ॥ + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380




**WANTED**

★అనఘా షాపింగ్‌మాల్ ఆర్‌పి రోడ్, నిజామాబాద్ నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (M/F) సెక్యూరిటి గార్డ్స్, టైలర్స్ (M/F) కావలెను. ఆసక్తిగలవారు నేరుగా సంప్రదించండి. NTZ-321171

**PASSPORT MISSING**

★I, ABDUL SALEEM S/o. ABDUL SHARIFUDDIN R/o.H.No.5-11-495, Yellammagutta, Nizamabad Dist. T.S. My Passport No.K0820750 Date of Issue 30-11-2011 Date of Expiry 29-11-2021 Place of Issue Riyadh. above passport was lost while I was travelling on bike from Yellammagutta to Vinayak-nagar, Any one found pls Contact 9704599449 NTZ-318457

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.